# ద్రావిడ విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యావిధానం - 2020 పై జాతీయ సదస్సు

**"జాతీయ విద్యా విధానం – 2020; విలువలతో కూడిన విద్య మరియు అనుభవైక జ్ఞానం"** అన్న అంశంపై ద్రావిడ విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగం 07-12-2021 వ తేదీన నిర్వహించిన జాతీయ సదస్సులో ముఖ్య అతిధిగా విచ్చేసిన వర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొ. తుమ్మల రామకృష్ణగారు మాట్లాడుతూ, మెకాలే దేశంలో ఆంగ్ల విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడం వలన, విద్య వ్యాపార సంబంధమై పోయిందనీ, విద్య జ్ఞాన సముపార్జనకోసం కాకుండా పోయిందన్నారు. మాతృభాషను మరచిపోరాదన్నారు. అయితే, వ్యక్తి ఎన్ని ఇతర భాషలు నేర్చుకుంటే ఆ వ్యక్తి అంతగా రాణిస్తాడని తెలిపారు. పూర్వం శతకాలు, కథలు ఉండేవన్నారు. పేదరాశి పెద్దమ్మ , పంచతంత్రకథలు లాంటివి ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. బట్టి విక్రమార్క కథలు, భేతాళ కథలు పిల్లలకి ఏమి బోధించాలి ? ఎలా బోధించాలి ? తెలియజేసేవన్నారు.

అందుకే, ఉన్నత ప్రమాణాలతో కూడుకుని, ఉన్నత విలువలతో కూడుకుని, ఉన్నత సంస్కారాలతో కూడుకుని, మనిషి యొక్క ఔన్నత్యానికి, జీవనోపాధికి ఉపయోగపడేటటువంటి ఉన్నత విద్యా విధానాన్ని కోరుకున్నట్లయితే దేశం ముందుకు వెళ్తుందన్నారు. అంతేకాకుండా, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వనరులు సమకూర్చుకున్నప్పుడు విద్యావిధానం మెరుగుపడుతుందనీ, అప్పుడే మానవ ప్రపంచం గొప్పగా ఫరిఢమిల్లగలదని తమ ప్రసంగంలో తెలియజేశారు. అందుకే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు కూడా ఈ దిశగా ప్రయత్నిస్తున్నారని వారు పేర్కొన్నారు.

కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసిన వర్సిటీ రిజిస్ట్రార్ డా.వేణుగోపాలరెడ్డి గారు మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన, విలువలతో కూడిన విద్యకావాలని, అట్టివిద్య యొక్క ప్రాముఖ్యతని గూర్చి ప్రహ్లాదుడు ఏనాడో తెలయజేశాడన్నారు. అంతేకాకుండా రాష్ట్రప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందనీ, ముఖ్యంగా విద్యావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న సత్సంకల్పంతో 4 సంవత్సరాల డిగ్రీ కోర్సులో 1 సంవత్సరం వృత్తి విద్యకు అవకాశానికి ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. విలువలతో కూడిన విద్య మరియు ఉపాధి కల్పించే విద్యకై మాన్యశ్రీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రథమ వక్తగా వ్యవహరించిన తమిళనాడుకు చెందిన గాంధిగ్రామ్ విశ్వవిద్యాలయం ప్రొ.జాహితా బేగమ్ గారు మాట్లాడుతూ, నేటి విద్యా విధానంలో య.జి., పి.జి కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులు ఎంతోమంది దేశంలో నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. దీనికి కారణం విద్యలో బట్టీ విధానానికి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడం, ఉద్యోగ నైపుణ్యాలను పెపొందించక పోవడమేనన్నారు. కానీ మన ప్రాచీన భారతదేశంలోని విద్యావిధానం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలలోని గురుకుల విధానం విద్యార్థుల స్వయం అనుభవం ద్వారా జ్ఞానార్జనకు తోడ్పడేదన్నారు.

విద్యార్థులు అధ్యాపకులను పరిశీలించడం ద్వారా, విషయాన్ని అవగాహనచేసుకోవడం ద్వారా, ప్రతిస్పందించడం ద్వారా, స్వీయ జ్ఞానాన్ని నిర్మించుకునేవారు. అందుకే, వారు పొందిన జ్ఞానాన్ని నిత్య జీవితంలో వినియోగించుకునేవారు. 'తిరుక్కురల్' కూడా మనం తెలుసుకున్న జ్ఞానం నిత్యజీవితంలో పాటించాలి అని బోధిస్తుంది అన్నారు. ఇదే అనుభవైక జ్ఞానం. ఇది పేరులో మాత్రమే కొత్తది కానీ ప్రాచీన విద్యావిధానమిదే. దీనినే NEP-2020 గట్టిగా నొక్కి వక్కాణించింది. కాబట్టి, అన్ని విద్యా సంస్థల్లోనూ ఈ అనుభవైక అభ్యసన లేక జ్ఞానం విద్యార్థులు పొందడానికి వీలుగా అధ్యాపకులు తగిన విధి విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు.

తర్వాత వక్త ప్రొ. రంగాచార్యులు గారు ప్రసంగిస్తూ, NEP – 2020 విద్యతోపాటు వినయము, చదువుతో పాటు సంస్కారము చాలా ఆవశ్యకమని, వివేకం లేని విజ్ఞానం మహా అపాయకరమని పేర్కొన్నారు. అందుకే, విద్యతో పాటు విశ్వజనీన విలువలైన సత్య, ధర్మ,శాంతి, ప్రేమ అహింసలను సమన్వయ పరచి బోధించాలన్నారు. అర్థవంతమైన, ప్రయోజనకరమైన జీవితం గడపడానికి బాహ్య, అంతఃపరిశుభ్రత, ధైర్యము, వినయం, సమయ పాలన, నియమపాలన, కలసికట్టు తనము, శ్రమించి పనిచేయిడం, కాలము కాయము సద్వినియోగము చేయడం, స్వయం సంవృద్ధి, ప్రతి పనిలో సామర్థ్యము, సంఘనీతి, నిస్వార్థత, ఆత్మవిశ్వాసము విద్యార్థులలో పెంపొందించవలసి ఉందన్నారు.

ఇవే కాకుండా, క్రమశిక్షణ, ఋజువర్తనము, సహనము, వినయము, నిరాడంబరత, సమత్వము, భగవద్విశ్వాసము, ఇంద్రియనిగ్రహము, స్నేహశీలత, సత్సంకల్పములు, సత్సంగము చాలా ప్రధానమన్నారు.

అంతేకాకుండా, మనిషిని మనిషిగా గౌరవించడానికి క్షమ, దయ, సానుభూతి, సర్వభూతదయ, స్నేహశీలత, సహనము, త్యాగము, నిస్వార్థము, నిష్కామసేవ విద్యార్థులలో పెంపొందించవలసి ఉందన్నారు. ఇవి మొదట అధ్యాపకులు ఆచరించి విద్యార్థులకు ఆదర్శం కావాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ సత్యసాయి విద్యా సంస్థలలో నిశ్శబ్ధంగా కూర్చోవటం, ప్రార్థన, సామూహిక భజన, సాంస్కృతిక మరియు సామూహిక కృత్యాల ద్వారా (5 teaching techniques) విద్యార్థులలో పై తెలిపిన మానవతా విలువలను పెంపొందిస్తున్నారని తెపిపారు. NEP – 2020 విద్యలో పై విలువలను గురించి నొక్కి వక్కాణించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి విద్యా విభాగం పీఠాధిపతి ప్రొ. శ్రీనివాస కూమార్ అధ్యక్షత వహించారు. అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, యు.జి, పి.జి. విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్.యశోద

వెబినార్ సమన్వయకర్త


3:29
usn-yiwr-air
Experiential Learning in National Educational Policy 2020
A. Jahitha begum
Professor and Head
Department of Education
Gandhigram Rural University
Dindigul Tamil Nadu
Jahee_j@yahoo.co.in
jahitha is presenting
Tummala
Dravidian
You
jahitha
48 others


usn-yiwr-air
Tummala
jahitha is presenting
Dravidian
Rapuru
jahitha
48 others